శిథిల వసతిగృహంలో చదువులు

భయం గుప్పెట్లో విద్యార్థులు

విశాలాంధ్ర-కే కోటపాడు: ఈ మండలం కొరువాడ బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరింది. విద్యార్థులను ప్రత్యామ్నాయంగా వేరొక భవనంలోకి మార్పు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ భవనం 1987లో నిర్మాణం చేశారు. ఎంతోమంది విద్యార్థులు ఈ వసతి గృహంలో ఉండి చదువుకున్నారు. ప్రస్తుతం 70 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. భవనం లోపల స్లాబు పూర్తిగా పెచ్చులు ఊడిపోయి ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వరుసగా వర్షాలు కురవడంతో ఈ భవనం లోకి నీరు చేరి ఎప్పుడు కూలిపోతుందో అన్న భయంతో విద్యార్థులు బిక్కుతో హడలిపోతున్నారు. వర్షం వస్తే గోడలకు విద్యుత్ సరఫరా అవటంతో ఏ గోడను ముట్టుకున్న కరెంట్ షాక్ కొడుతుంది. ఈ విషయమై గతంలో బీసీ వెల్ఫేర్ అధికారులు సందర్శించి హాస్టల్ వర్షానికి కారుతుందని నిర్ధారించారు. నెలలు గడుస్తున్న విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదని విద్యార్థి సంఘం నాయకులు కే రమేష్ బి రమేష్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. విద్యార్థుల పుస్తకాలు బట్టలు తడిసిపోతున్నాయని జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులందరినీ వేరొక భవనంలోకి తరలించాలని అలాగే కొత్తగా వసతి గృహ నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. గోవిందరావు డిమాండ్ చేశారు.

రెండు రూపాయలకే కిలో బియ్యం అందించే ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుంది

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి

విశాలాంధ్ర-కె.కోటపాడు : పేదలకు కిలో బియ్యం రెండు రూపాయలకే అందించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. స్థానిక శ్రీ రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో సోమవారం రేషన్ స్మార్ట్ కార్డ్స్ పంపిణీ జరిగింది. స్థానిక తహసీల్దార్ భుజంగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే బండారు పాల్గొని స్మార్ట్ కార్డ్స్ పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యావసర సరకుల పంపిణీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నాయని చెప్పారు. నేడు ఉచితగా ఇస్తున్న కిలో బియ్యం పథకం నాడు రెండు రూపాయలకే పేదలకు అందచేసిన ఘనత అన్న ఎన్టీఆర్ ది అన్నారు. కేవలం వారం రోజులు మాత్రమే పనిచేసే రేషన్ డిపోలు నెలలో 25రోజులు పనిచేసేలా చేసిన ఘనత చంద్రబాబు ది అన్నారు. నేటి స్మార్ట్ కార్డ్ అందుబాటులోకి తీసుకువచ్చింది పౌర సరఫరాల మంత్రి, ఐటీ మంత్రి లోకేష్ కృషి అన్నారు. వృద్ధులకు మాత్రమే ఇళ్లకు వెళ్లి రేషన్ సరఫరా చేయాలన్నారు. డీలర్స్ బాగా పనిచేస్తున్నారని ఇంకా బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే బండారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాడుగుల ఇంచార్జి వాసిరెడ్డి ఏసుదాసు , పి వి జి కుమార్ ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్ జూరెడ్డి రాము నబ్బవరపు రామనాయుడు కన్నూరు సూర్యనారాయణ దోకల నరసింహా మూర్తి స్థానిక సర్పంచ్ భవాని తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

విశాలాంధ్ర -సబ్బవరం: పశువులకు గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు రైతులు విధిగా వేయించాలి-జిల్లా పశుశాంవర్ధక శాఖ అధికారి డా. బి. రామ్మోహన్ రావు అన్నారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామం లో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం లో భాగంగా ఈ నెల 15 వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు జరిగే గాలి కుంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బోచర్ ను సోమవారం జిల్లా పశుశాంవర్ధక శాఖ అధికారి డి. బి. రామ్మోహన్ రావు ఎంపీపీ బోకం సూర్యకుమారి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 నెలలు దాటిన ప్రతి పశువులకి టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. అలాగే మొగలిపురం గ్రామంలో పశువులకి గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం బ్రోచర్ను గ్రామ సర్పంచ్ గండి అరుణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సబ్బవరం సహాయ సంచాలకులు డా. వి. చిట్టినాయుడు సర్పంచ్ బండారు శ్రీను , జనసేన నాయకులు కెవిన్ , గజ్జి నరసింగరావు, తమరాన బంగారు నాయుడు, ఎం రాము తమరాన సత్యనారాయణ, గుల్లేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ బి.సంధ్య, డాక్టర్ త్రినాథ్, పాడి రైతులు పాల్గొన్నారు

డిసిసిబి చైర్మన్ తాతారావు కు ఘన సత్కారం

విశాలాంధ్ర-పాయకరావుపేట : డిసిసిబి చైర్మన్ గా పదవి చేపట్టి పాయకరావుపేట వచ్చిన కోన తాతారావు ను పాయకరావుపేట జనసేన పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూలదండలు, శాలువాలతో కోన తాతారావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరట్లకోట సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, దేవాది మంగాదేవి, జగతా శ్రీధర్, ఇంజరపు సూరిబాబు, కువల కుమార్, ఐ.ఎన్. మూర్తి, మంచాల గోపి, పెంకే శ్రీను, కర్రి శ్రీను పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామకృష్ణ

విశాలాంధ్ర-కశింకోట: నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని చింతలపాలెం,నరసింగబిల్లి గ్రామంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ వ్యవస్థలో పారదర్శకత కోసం స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.స్మార్ట్ కార్డులపై ముద్రించిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసినప్పుడు ఒక వెబ్ లింక్ ఓపెన్ అయ్యి కార్డు హెూల్డర్ కి సంబంధించిన సమాచారం పేరు, లింగము, వయసు, కుటుంబ వివరాలు, ఈకేవైసీ కేటాయించ పడిన పరిమాణం రేషన్ తీసుకున్న వారి వివరాలు, రేషన్ హక్కులు, రేషన్ డిపో వివరాలు అందులో లభిస్తాయన్నారు. ఈ కార్డుల ద్వారా సరైన వ్యక్తికి సరైన సమయంలో రేషన్ పంపిణీ చేరేలా చూసి దుర్వినియోగం లేదా ఆలస్యం లేకుండా జరుగుతుందని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో సుమారు 72వేల కార్డులు రావడం జరిగిందన్నారు. అందులో అనకాపల్లి మండలంలో సుమారు 52వేలు, కసింకోట మండలంలో 20వేల కార్డులు వచ్చాయని చెప్పారు. ఈ కార్డులన్నీ అభ్యర్థులు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరి సన్యాసిరావు సేవలు ఎనలేనివి...

మాజీ ఎంపీటీసీ దర్మిరెడ్డి

విశాలాంధ్ర - అచ్యుతా పురం: 12 సంవత్స రాలుగా విలేకరి సన్యాసిరావు వర్ధంతి , సేవా కార్యక్రమాలతో సన్యాసిరావు కుటుంబ సభ్యులు చేయడం అభినందనీయమని చోడపల్లి మాజీ ఎంపీటీసీ దర్మిరెడ్డి సన్యాసినాయుడు(బాబు) అన్నారు . సోమవారం రామన్నపాలెం గ్రామానికి చెందిన ధర్మిరెడ్డి సన్యాసిరావు (విలేకరి) 12వ వర్ధంతి సందర్భంగా స్థానిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన నోట్ పుస్తకాలు , పెన్నులు ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు . అనంతరం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భోజనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పీఎస్ టి పట్నాయక్ మాట్లాడుతూ విలేకరి సన్యాసిరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎంఎం శర్మ , దర్మిరెడ్డి నాయుడుబాబు , ధర్మిరెడ్డి శ్రీను , ధర్మిరెడ్డి అప్పలనాయుడు , రాజు , రేవతి , కీర్తి సురేష్ , లక్ష్మి , రాము , లక్ష్మణ్ , రవి , వంశీ , జస్విన్, నేహన్స్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పెనుగొల్లు లో వయోజన విద్యా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -యస్. రాయవరం : మండలంలోని పెనుగొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో వయోజన విద్యా కేంద్రంను ప్రారంభించారు. లిట రీ ఇండియా ట్రస్ట్ చెన్నై వారు సహకారంతో తేజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ విద్యా కేంద్రాలను నెలకొల్పడం జరుగుతుందని నిర్వాహకులు దూలపల్లి నాగేశ్వరరావు తెలిపారు .ఈ కార్యక్రమంలోవైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న ,మాజీ సర్పంచ్ గోరింట్ల సత్తిబాబు (ఆశ),జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు గట్టెం నానాజీ , ట్రస్ట్ సభ్యులు కర్రి నూకరాజు ,టీచర్ సిహెచ్ .భారతి తదితరులు పాల్గొన్నారు .

బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ మత్స్యకారుల నిరసన

కేసులకు భయపడేది లేదు

విశాలాంధ్ర-నక్కపల్లి: రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్ పార్క్ వద్దంటూ దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మత్స్యకారులు రెండో రోజు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. మత్స్యకారులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి అన్ని పార్టీ వర్గాలు మద్దతు తెలపడంతో మత్స్య కారులు బల్క్డగ్ పార్కును వద్దంటూ నినా దాలు చేశారు. ఈ మేరకు ఆదివారం మత్స్యకారులు చేపట్టిన నిరసనకు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేవని పోలీసులు 13 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం మత్స్యకారులు ఉరితాళ్ళతో రెండోరోజు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ కేసులకు భయపడేది లేదని ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్కును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని ఇప్పటికే సముద్ర సంపద లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అనారోగ్య బారిన పడుతున్నామని మా ఉనికి దెబ్బతింటుందని ఆవేదన చెందారు. బల్క్ డ్రగ్ పార్క్ వద్దంటూ నినాదాలు చేశారు. పోలీసులు కేసులు పెట్టిన భయపడే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం బల్క్ డ్రగ్స్ పార్కును ఈ ప్రాంతంలో నిర్మించవద్దని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు.

క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలు పరిష్కరించాలి

ఏఅర్జీల సమాచారం కోసం అర్జీదా 1100 కాల్ చేసి తెలుసుకోవాలి

పిజిఆర్.ఎస్.కు 313 అర్జీలు : జేసీ జాహ్నవి

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డి.అర్వో వై. సత్యన్నారాయణ రావు, పిజిఆర్ఎస్ ప్రత్యేక ఉప కలెక్టర్ ఎన్. సుబ్బలక్ష్మి లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియ జేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియ జేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. వి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు జరిగిన పి.జి.అర్.ఎస్. లో 313 అర్జీలు స్వీకరించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృధి పధక సంచాలకులు శచి దేవి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పువ్వులు, కూరగాయల సాగు రంగాల అభివృద్ధికి ప్రోత్సహించాలి

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో విజయకృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలో పశు సంపద, పువ్వులు, కూరగాయలు సాగు రంగాల అభివృద్ధికి ప్రోత్సాహాన్నందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆమె పాల్గొని జిల్లా అభివృద్ధి నివేదికను తెలియజేసారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి ప్రతి ఇంటికి ఒకటి కంటే ఎక్కువ పశువులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. అందుకుగాను ఉత్తమ జాతి జీవాలను ఇతర రాష్ట్రాలనుండి కొనుగోలుకు లబ్దిదారులకు ఋణములతోపాటు, సబ్సిడీలను అందించాలని కోరారు. విశాఖనగరం దగ్గరలో ఉన్నందున కూరగాయలు, పువ్వులకు విపరీతమైన డిమాండు ఉందని వాటి సాగుకు ఉత్సాహవంతులైన రైతులను గుర్తించడం జరిగిందని తెలిపారు. కూరగాయలు సాగు విస్తీర్ణం పెంచుటకు జిల్లాలో బిందుసేద్యం లక్ష్యాలు పెంచాలని, పువ్వులు (ఫ్లోరికల్చర్) సాగు పెంపొందించుటకు అవసరమైన ప్రోత్సాహకాలు, మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ. పశుసంవర్ధక, ఉద్యాన పంటలకు అధిక ప్రాధ్యానమివ్వాలన్నారు. పధకాలు క్షేత్రస్థాయిలో గ్రౌండింగు జరిగినప్పుడే వాటి ఫలితాలు వస్తాయని కావున పధకాలను క్షేత్రస్థాయిలో అమలయ్యేలా, గ్రౌండింగు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువ మంది పధకాలు ద్వారా లబ్దిపొందేలా చూడాలన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు

ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు

విశాలాంధ్ర-చోడవరం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు వున్నాయని చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. చోడవరం మేజర్ పంచాయతీ పరిధి లోని రేవళ్ల ఎడ్ల వీధి తదితర ప్రాంతాలలో సోమవారం రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత రేషన్ కార్డు స్థానంలో క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా రేషన్ సరుకులు పంపిణీ, ఇతర అవసరాలకు సంబంధించి భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఏటీఎం కార్డు మాదిరిగా ఉండే స్మార్ట్ రేషన్ కార్డు రేషన్ వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. స్త్రీశక్తి పథకంలో మహిళలు బస్సులలో ప్రయాణించేటప్పుడు స్మార్ట్ రేషన్ కార్డును గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగించవచ్చునని తెలిపారు. రేషన్ తీసుకునే సమయంలో అవకతవకలకు ఆస్కారం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏ. రామారావు, డిటి, చోడవరం పిఎసిఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, స్వయంభు గౌరీశ్వరాలయం చైర్మన్ గూనూరు సురేష్, దేవరపల్లి వెంకట అప్పారావు సిరిపురపు రమేష్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు బొడ్డపాటి లక్ష్మణరావు, రేషన్ డీలర్లు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రాంబిల్లి పి ఎ సి ఎస్ చైర్మన్

విశాలాంధ్ర-రాంబిల్లి : ఇటీవలే రాంబిల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ గా ఎన్నికైన ఏరిపల్లి చిట్టిబాబు సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రాంబిల్లి పీఏసీకి మంచి పేరు వచ్చే విధంగా పనిచేసి, రైతులకి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సకాలంలో రుణాలు ఇప్పించే బాధ్యత తీసుకోవాలని అలాగే అతనిపై నమ్మకం ఉంచి కూటమి ప్రభుత్వం అప్పగించిన పదవికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు ఎరిపల్లి అజయ్ , జిరాయితీ చింతువ పంచాయతీ గ్రామ పార్టీ అధ్యక్షులు చెల్లూరి ఆనంద్,ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవింద్ , రాంబిల్లి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కారే రాముడు, రాంబిల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలెపు అప్పలరాజు, బూత్ ఇన్చార్జ్ చెల్లూరి జగ్గారావు , గోవింపాలెం గ్రామ పార్టీ కార్యదర్శి గెద్దాడ శ్రీనువాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గనగళ్ళ నూకరాజు, వాడ్ర వెంకట్రావు గారు,లంకాడ గోవింద్, గనగళ్ళ సత్తిబాబు, చెల్లూరి సత్తిబాబు, తాతారావు, గనగళ్ళ చంటి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలి

సిద్దార్థ సోషల్ సర్వీస్ & కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట ప్ల కార్డులతో నిరసన

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రజలకు రక్షణ భద్రతను కల్పించాలని కోరుతూ సిద్దార్థ సోషల్ సర్వీస్ & కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జోనల్ కార్యాలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు ప్లే కార్డులతో నిరసన తెలిపి జోనల్ కమిషనర్ కె .చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బల్లానాగభూషణము మాట్లాడుతూ.పట్టణం లో అన్ని ముఖ్యమైన రోడ్డు మార్గాలలో విపరీతమైన ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తూ ఉండడం అలాగే తోపుడు బండ్ల వ్యాపారులు, చిరు వ్యాపారాలు చేసుకొనే వారు వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలను సైతం ఆక్రమించి తమ ఇష్టానుసారంగా వ్యాపారాలు సాగిస్తుండటం వలన పాద చారులు, వాహనవాహనదారులు మరీ ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు, పాదచారులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. కొంతమంది రోడ్డు ప్రమాదాలకు గురై క్షతగాత్రులుగా మారడం, కొంతమంది ప్రాణాలను పోగొట్టుకోవడం వంటి సంఘటనలు దృష్ట్యా ఈ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, కార్యవర్గ సభ్యులు అయ్యార రమణమూర్తి, పొట్టి శ్రీరాములు, భవన్ సంస్థ అధ్యక్షులు పిరాట్ల నరసింహమూర్తి, వికలాంగుల హక్కుల పోరాటసమితి నిర్వాహకులు బుగిడి నూకప్పారావు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

పెనుగొల్లు గ్రోయిన్ నిర్మాణం కు 99 లక్షలు మంజూరు

హోంమంత్రి అనిత ప్రత్యేక చొరవ

- రైతుల్లో ఆనందం -త్వరలో పనులు ప్రారంభం

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో పెనుగొల్లు గ్రోయిన్ నిర్మాణం కోసం 99 లక్షలు మంజూరయ్యాయి. ధర్మవరం గ్రామ సమీపంలో వరహా నదిపై ఉన్న పెనుగొల్లు గ్రోయిన్ దెబ్బ తిన్నది గత కొద్ది సంవత్సరాలుగా ఈ గ్రోయిన్ పై సుమారు 12 గ్రామాల్లో రైతులు వరహానదిపై వచ్చే నీరు ద్వారా పంటలు సాగు చేయడం జరుగుతుంది.ఈ గ్రోయిన్ మరమ్మతులు గురవడంతో ఎస్. రాయవరం, పేట సూదిపురం సర్వసిద్ధి, ఉప్పరాపల్లి, వెంకటాపురం లింగరాజుపాలెం కర్రివారిపాలెం ప్రాంతాలలో సుమారు 6000 ఎకరాలు కు సాగునీరు సక్రమంగా రాకపోవడంతో పంటలకు ఇబ్బంది కలుగుతుంది తాత్కాలిక పనులు చేసినప్పటికీ భారీ వరదలు రావడంతో పలుమార్లు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ కూటమి ప్రభుత్వము వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి ఈ గ్రోయిన్ సమస్య రైతులు తీసుకొని వెళ్లడంతో ఆమె చొరవతో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో మాట్లాడి ఈ గ్రోయిన్ శాశ్వత పరిష్కారం చేయాలని సూచించారు. దీంతో ఇరిగేషన్ అధికారుల ప్రతిపాదనలతో జిల్లా కలెక్టర్ జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ సంబంధించిన నిధుల నుంచి గ్రోయిన్ నిర్మాణం కు 99 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ నిర్మాణం పనులకు నిధులు మంజూరు అవడంతో రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు .వరదల సమయం కావడంతో నదిలో నీరు తగ్గిన తర్వాత త్వరలో పనులు ప్రారంభిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డే

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం లయన్స్ క్లబ్ నవ్య వారి ఆధ్వర్యం లో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్స్ అయినా లయన్ గొలుసు శ్రీనివాసరావుని లయన్ కాకర్ల శివ సత్యనారాయణని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారి అనుభవాలు తెలియజేస్తూ గొలుసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ చేసి ఎన్టిపిసి లిమిటెడ్ లో డీజీఎం గా మరియు జిందాల్ పవర్ లో జనరల్ మేనేజర్ గా విద్యుత్ రంగంలో దేశంలో పలుచోట్ల నాలుగు దశాబ్దాలుగా వారి సేవలు అంకిత భావంతో పనిచేసినట్లు ఆయన తెలియజేశారు. అలాగే కాకర్ల శివ సత్యనారాయణ మాట్లాడుతూ తాను సివిల్ ఇంజనీర్ చేసి నర్సీపట్నం డివిజన్ సంబంధించి పలు మండలాల్లో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ లో 30 సంవత్సరాలు ఆయన సేవలు అందించినట్లు ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్ సిహెచ్ ఇంద్ర గారు మాట్లాడుతూ దేశ పురోగతి లో ఇంజనీర్స్ పాత్ర ఎంతో ఉందని వారు నిబద్ధత పనిచేయడం ద్వారా అనేక కట్టడాలు వంతెనలు నూతన ఆవిష్కరణలు ఈరోజు అందుబాటులోకి వచ్చాయని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కర్రీ రామ్ గోపాల్, సెక్రటరీ బేతిరెడ్డి విజయకుమార్, క్లబ్ సీనియర్ సభ్యులు వికాస్ సతీష్, ఊడి అప్పారావు, ప్రేమాకర్ , సుతాపల్లి చైతన్య , పెనుగొండ వినోద్, ఆళ్ల ప్రసాద్ , భీమిరెడ్డి చిన్న రాజు, ప్రియాంక , పలువురు పాల్గొన్నారు.

వాడ్రాపల్లిలో గౌరీ పరమేశ్వరుల ఆలయ నిర్మాణానికి విరాళాలు

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో గౌరీ యూత్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గౌరీ పరమేశ్వరుల నూతన ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఆలయ మండపం పనులు పూర్తికాగా,గుడి రాజగోపురం పనులు జరుగుతున్నాయి.ఆలయ నిర్మాణానికి కొయిలాడ దశవతారం రూ. లక్ష విరాళం అందించారు.కొయిలాడ దశావతారం సహకారంతో కొయిలాడ దొరప్పలనాయుడు కుమారులు లక్ష నూట పదహార్లు,పవర్ టెక్ ఇండస్ట్రియల్ సొల్యూషన్ ఎండీ అనాల అంజిబాబు రూ. 50వేలు, డాల్ఫిన్ డియోగ్నటిక్స్ ఎండీ డాక్టర్ సురేష్ రూ. 50వేలు, భూమాత ఎస్టేట్స్ చైర్మన్ టి.పూర్ణచంద్రరావు రూ. 25 వేలు,సెంటర్ పాయింట్ హెరిటల్ అధినేత సి.పురుషోత్తమరెడ్డి 20వేల రూపాయలు విరాళాలు అందజేశారు..

నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర -నర్సీపట్నం రూరల్ : రహస్యంగా నిర్వహిస్తున్న నాటు సారా స్థావరలపై ఆకస్మకంగా నర్సీపట్నం రూరల్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూరల్ సీఐ రేవతమ్మ ,ఎస్ఐ రాజారావు ఆధ్వర్యంలో నర్సీపట్నం పరిసర ప్రాంతంలోని బంగారయ్యపేట , బాపిరాజు కొత్తపాలెం గ్రామాల్లో నాటు సారా తయారు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు సిఐ రేవతమ్మ తెలియజేశారు. ఈ దాడుల్లో 3,500 లీటర్ల ఎఫ్ జెవాష్ పులుసు స్వాధీనం చేసుకుని , నాటు సారా తయారీకి ఉపయోగించే పాత్రలు వివిధ వస్తువులను అక్కడికక్కడే ధ్వంసం చేశామని తెలిపారు. అక్రమంగా నాటు సారా కాచిన ,విక్రయించిన చట్టరీత్యా నేరమని, ధిక్కరించిన వారిపై కేసుల నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి 2
మంగళవారం 16, సెప్టెంబర్ 2025

జోగంపేటలో సమగ్ర మహిళ అవగాహన సంఘం ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

అట్టడుగున ఉన్న మహిళలకు అవగాహన కల్పించడమే మా సంఘ లక్ష్యం

విశాలాంధ్ర-గొలుగొండ: మండలం జోగంపేటలో కార్యనిర్వహిస్తున్న సమగ్ర మహిళా అవగాహన సంఘం (విమ్స్) ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎల్వి రమణ చేతుల మీదుగా ఆదివారం మహిళలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. గ్రామస్థ ప్రాంతాల అనేక కుటుంబాలు ఆర్థికంగా సవాళ్లకు లోనవుతున్న ఈ సందర్భంలో సంఘం చేపట్టిన ఇలాంటి చర్యలు ప్రత్యక్ష సాయం కేవలం సరుకుల ప్యాకెట్లకే పరిమితం కాకుండా సంక్షేమానికి దారిచేర్చే అవగాహన కార్యక్రమాలతో మేళవించి ఉంచుతాది.కార్యక్రమంలో పంపిణీ చేసుకున్న పిండి, మసాలా, సబ్బు, హార్మోన్-ఫ్రీ సబ్బులు వంటి నిత్యవసర సరుకులు సమర్థవంతంగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే శుభ్రత, స్వచ్ఛత, మహిళల ఆరోగ్యం, జనన నియంత్రణ, గర్భనిరోధక సమాచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చిన్న చర్చలు, బ్రోషర్ల పంపిణీ చేయడం ద్వారా అవగాహన పెంపొందించడం జరిగింది. ప్రత్యేకంగా అట్టడుగున ఉండే, వయోజన మహిళల వరకు సేవలు చేరుస్తూ వారి అవసరాలను గుర్తించి వాటిని తీర్చడం సంఘం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని సంఘం అధ్యక్షుడు ఎల్ వి రమణ వ్యాఖ్యానించారు: "అట్టడుగున ఉన్న మహిళలకు అవగాహన కల్పించడమే మా సంఘము యొక్క ఉద్దేశం". ఈ సంక్షిప్తమైన మాటే సంఘంపై నడిచే దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుదని అలాగే అవగాహన ద్వారా మహిళలకు తమ హక్కులు, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక సాధన మార్గాలపై బలమైన అవగాహన కలిగిస్తే, వారి జీవనమా ర్గాలు స్థిరీకరించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక మహిళలు, యువతకు స్వ-సహాయక గ్రూపులు స్థాపించడం, నూతన నైపుణ్య శిక్షణలు, స్వయం ఉపాధి అవకాశాలపై మీటింగ్‌లు నిర్వహిం చడం వంటి దీర్ఘకాలిక కార్యక్రమాల యోచన కూడా పునరుద్ధరించబడింది. ప్రభుత్వం, స్థానిక సంస్థలతో కలిసి కొనసాగే ఈ చర్యలు సమగ్ర వంగముగా ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడతాయి అని అన్నారు. మొత్తంమీదుగా సమగ్ర మహిళా అవగాహన సంఘం చేపట్టిన నిత్యవసర సరుకుల పంపిణీ మరియు అవగాహన కార్యక్రమం సామాజిక బాధ్యత జరిపే సరసమైన ఉదాహరణగా నిలుస్తుందనీ. దీని ద్వారా గ్రామీణ మహిళలలో తెలియకుండానే ఉండే సమస్యలకు పరిష్కారాల వైపు మార్గదర్శకం నడిపించడమే సంఘం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సేల్స్ ఎగ్జిక్యూటివ్ నాగ దుర్గ, మాణిక్యం, చిరంజీవి మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కలిగొట్ల పిఏసిఎస్ నూతన అధ్యక్షుడుగా దేముడు నాయుడు

విశాలాంధ్ర-దేవరాపల్లి : సహకార రంగం అభివృద్ధికి సొసైటీ అధ్యక్షులు చిత్తశుద్ధితో పనిచేయాలని, కూటమి ప్రభుత్వం రైతాంగానికి ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని కలిగొట్ల పిఏసిఎస్ నూతన అధ్యక్షులుగా దొగ్గ దేముడు నాయుడు, డైరెక్టర్లుగా కాసుబాబు, నరసింహారావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నూతన అధ్యక్షులను, డైరెక్టర్లను సత్కరించి అభినందించారు. ఈ సభలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ నవంబర్ నాటికి చుక్కనీరు వృధా కాకుండా రైతు ఏడాదికి రెండు పంటలు పండించే విధంగా రైవాడ నీరు పుష్కలంగా అందిస్తామన్నారు. రైతు వ్యవసాయ లాభాసాటి పంటలు వైపు మొగ్గ చూపాలన్నారు.దేవరాపల్లి జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ బాధ్యతగా పనిచేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలన్నారు. కలిగొట్ల శారదా నదిపై అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన పనులు త్వరలో పూర్తవుతాయన్నారు.అనంతరం ఎమ్మెల్యే బండారుకు గ్రామస్తులు జ్ఞాపకను అందజేసి సత్కరించారు. అంతకుముందు సీనియర్ నాయకులు దొగ్గ అన్నం నాయుడు, ఇటీవల అకాల మరణం చెందిన శ్రీనును స్మరిస్తూ ఘనంగా అర్పించారు. కార్యక్రమానికి కలిగొట్ల పిఏసిఎస్ పరిధిలోని తిమిరాం, మామిడిపల్లి, బి.కింతాడ అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్,మాడుగుల నియోజకవర్గ టిడిపి పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాసు, రైవాడ జలాశయం కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, దేవరాపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు పూడి సత్యారావు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, మాజీ ఎంపీపీ రావాడ సింహాద్రి నాయుడు, మండల మాజీ అధ్యక్ష కార్యదర్శులు బండారు రామారావు, శరఖాన సూర్యనారాయణ,కొమర బాబురావు, లెక్కల సత్యనారాయణ, అవుగడ్డ కోటిపల్లి నాయుడు,గొర్రుపోటు నర్సింహమూర్తి, చామంతుల వెంకన్న దొర, డిసిసిబి మేనేజర్ పూర్ణచంద్రరావు, సీఈవోలు రుత్తల వెంకట్రావు, ఎస్. కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల వేదికలో 40 ఫిర్యాదులు

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల వేదికలో ఎస్పీ తుహిన్ సిన్హా 40 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు - 23, కుటుంబ కలహాలు-4, మోసాలకు సంబంధించినవి- 3, ఇతర విభాగాలకు చెందినవి - 10 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఎస్పీ సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవం నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 7రోజులలోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. చేపట్టిన చర్యల వివరాలను తప్పనిసరిగా జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి అని సూచించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర -పాయకరావు పేట: జాతీయ పశువ్యాధి నియం త్రణ పథకంలో భాగంగా పాయకరావుపేట మండలంలో 18,876 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వడ్డి శ్రీధర్ తెలిపారు. మండలంలోని పి.ఎల్.పురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి 852 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. పశువులకు టీకాలు వేయించుకునేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, సర్పంచ్ పడాల సోమన్న దొర, ఎంపీటీసీ నాగం వెంకటరత్నం,మేడిశెట్టి దివాణం, వైద్యాధికారులు శరణ్య, గుప్త, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అదిరెడ్డిపాలెంలో బోర్ వెల్ పనులు ప్రారంభం

ఎంపీటీసీ-2 బైలపూడి దేముడు బాబు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీ ఆదిరెడ్డిపాలెం గ్రామంలో పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలు మేరకు మండల పరిషత్ నిధులు తో సోమవారం బోర్వెల్ పనులను సబ్బవరం ఎంపిటిసి-2 బైలపూడి దేముడుబాబు ప్రారంభించారు. అలాగే రేషన్ స్మార్ట్ కార్డ్స్ ఆయన ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సబ్బవరం సర్పంచ్ దేద్దం ప్రసాద్, మాజీ ఆర్ఈసిఎస్ చైర్మన్ కోటన అప్పారావు ,ఆదిరెడ్డి. పోతుబాబు, ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, సబ్బవరపు పైడంనాయుడు, గొర్లి కనకం, కోటన సన్నిబాబు, సబ్బవరపు రామకృష్ణ, మద్దు రమేష్, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకులకు చిరు సత్కారం



విశాలాంధ్ర- బుచ్చయ్య పేట :మండలంలో వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకునిగా ఎంపికైన కళాశాల ప్రిన్సిపల్ జి.చిన్నారావును మండల వైస్ ఎంపీపీ దొండ లలిత నారాయణ మూర్తి చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల కేటగిరిలో ఎంపికైన వడ్డాది ఎస్సీ కాలనీ పాఠశాల ఉపాధ్యాయురాలు నిమ్మల రమ ను సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవల్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డులు అందుకుని వడ్డాది గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ కోవెల జనార్దన్ రావు.ఎంపిటిసి కోరుకొండ రమణ. పాఠశాల కమిటీ చైర్మన్ లు. వంగలి అప్పారావు. తురాయి మనోహర్ . వార్డ్ మెంబర్లు వెలుగుల అయ్యన్న దొర. మామిడి వెంకటస్వామి.. పాఠశాల వైస్ చైర్మన్. వంగలి సునీత. నాయకులు. పెంటకోట ప్రసాద్. కోరుకొండ దాసు. కోరుకొండ శ్రీనివాసరావు. ప్రగడ శ్రీనివా సరావు ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

మన డబ్బులు... మన లెక్కలు అంతా తెలుసుకోవాలి : డీఆర్డీఏ

విశాలాంధ్ర-సబ్బవరం: మన డబ్బులు.. మన లెక్కలు యాప్ ద్వారా మన సంఘం పొదుపులు, సంఘం అప్పులు, వ్యక్తిగత పొదుపులు, వ్యక్తిగత అప్పులు అందరూ తెలుసుకోవాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శచీదేవి తెలిపారు. మండలంలోని గణపతి నగర్ గ్రామంలో సోమవారం మహా గణపతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో మన డబ్బులు.. మన లెక్కలు కార్యక్రమం పై నిర్వ హించిన ర్యాలీ,గ్రామసభ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘంలో చేసుకుంటున్న పొదుపులు సభ్యులు వారిగా ఎవరు పొదుపులు ఎంత ఎవరు అప్పులు ఎంత అనేది యాప్ ద్వారా తెలుసుకోవడం అలాగే తేడాలు ఉంటే ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, ఏపిఎం సిహెచ్. శ్రీనివాసరావు మండల సమైక్య అధ్యక్షురాలు దాసరి సునీత గ్రామ సంఘం అధ్యక్షురాలు కోన విజయ్ కార్యకర్తలు రేచపూడి రమణ కర్రీ శ్రీనివాసరావు గ్రామ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల సంఘం కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-చీడికాడ :మండలంలోని అప్పలరాజుపురం లలితాదేవి ఆలయంలో మండల నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గం సంఘ నాయకులు కాసుబాబు గోవింద ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు ఈసంఘం అధ్యక్షులుగా కనపోరుసుల శ్రీరామమూర్తి కార్యదర్శిగా కోట జగ్గారావు ఉపాధ్యక్షులుగా మహేంద్ర రాల సత్యనారాయణ మరో 10 మంది కార్యవర్గ సభ్యులను నాయి బ్రాహ్మణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు కనపోరుసుల శ్రీరామ మూర్తి కోడూరు శ్రీరామ మూర్తి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు సంఘం ఐక్యతగా ఉంటే ఏ సమస్య అయిన పరిష్కరించు కోవచ్చునన్నారు నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం 50 సంవత్సరాలుకే పింఛన్ మంజూరు చేయాలని పనిముట్లు ఇవ్వాలని అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని వారు కోరారు

గోవాడలో ఈ నెల 20న రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీలు

విశాలాంధ్ర-చోడవరం: మండలంలోని గోవాడ గ్రామంలోని గౌరీశ్వరాలయంలో వేంచేసిన మహాగణపతి అనుపు మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 20న రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సోమవారం ఓ ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉత్సవ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. జిల్లా లో అత్యంత ప్రజాదరణ పొందిన గోవాడ గౌరీశ్వరాలయంలో వేంచేసిన మహాగణపతి నిమజ్జనం అత్యంత వేడుకగా చేయడం ఇక్కడి సాంప్రదాయం. డాన్స్ బేబీ డాన్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 50 వేల ప్రథమ బహుమతిగా ప్రకటించారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం:మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ పెదనాయుడు పాలెం గ్రామంలో కొత్తగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులు ను సోమవారం గ్రామ సర్పంచ్ దేద్దం ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్, సబ్బవరం పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు పోతల కనకరాజు,గండి శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్, సబ్బవరం పంచాయతీ టీడీపీ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు నాగేంద్ర కుమార్, మాజీ పి ఎ సి ఎస్ డైరెక్టర్ కిల్లి వెంకట సత్యనారాయణ, పోతల వెంకటరమణ, సబ్బవరపు సత్యనారాయణ, లాలం గోవింద్, గండి నవీన్, మండల తాతబాబు,సమ్మింగి దేముడు, సచివాలయం సెక్రటరీ బి సాయి గీత, వెల్ఫేర్ అసిస్టెంట్ కే సూర్యనారాయణ, వీఆర్వో ఆది రెడ్డి రవి ,డిజిటల్ అసిస్టెంట్ ఎస్ వరప్రసాద్, మహిళా పోలీస్ కోటాన సుధా, ఇంజనీర్ అసిస్టెంట్ ఎస్ పావనీ తదితరులు పాల్గొన్నారు.

రూ. 3 వేల కోట్ల వ్యాపారం లక్ష్యం

- రూ.58 కోట్ల బినామీ రుణాలు -డిసిసిబి చైర్మన్ కోన తాతారావు

విశాలాంధ్ర-పాయకరావుపేట : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఈ ఏడాది రూ. 3 వేల కోట్ల వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు బ్యాంకు చైర్మన్ కోన తాతారావు వెల్లడించారు. ఇప్పటికే రూ. 2,800 కోట్ల వ్యాపారం చేసినట్టు తెలిపారు. మండలంలోని నామవరం పీఏసీఎస్ పరిధిలోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 5 లక్షల చొప్పున ఇద్దరు రైతులకు రుణాల చెక్కులు పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూ.58 కోట్ల బినామీ రుణాలు తీసుకున్నట్లు గుర్తించామన్నారు. వీటిపై స్పెషల్ టాస్క్ ఫోర్స్ తో విచారణ జరిపి రికవరీ చేస్తామని తెలిపారు. డిసిసిబి ఉమ్మడి విశాఖ పరిధిలో రూ. 1,400 కోట్లు డిపాజిట్ల రూపంలో సేకరించామని, రూ. 1,300 కోట్లు రుణాలు అందజేశామన్నారు. జిల్లాలో ఉన్న 98 పిఏసిఎస్ ల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు డోర్ స్టెప్ సేవలు లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళుతున్నామన్నారు. బ్యాంకులు, పిఏసిఎస్ లు పటిష్ట పరిచేందుకు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవకతవకలు జరగకుండా పారదర్శక సహకార పాలన కోసం, ఏరోజుకారోజు పిఏసిఎస్ లకు వచ్చిన నగదు బ్యాంకులో జమ అయ్యే విధంగా, కేంద్ర సహకార బ్యాంకులో డాష్ బోర్డులో సమాచారం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంటలతో సంబంధం లేకుండా ఎకరాకు 4 శాతం వడ్డీతో రూ. 3 లక్షల రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. తీసుకున్న రుణాన్ని రైతు సక్రమంగా చెల్లిస్తే రెండు శాతం కేంద్రం, రెండు శాతం రాష్ట్రం వడ్డీ చెల్లించే అవకాశం ఉందన్నారు. పిఏసిఎస్ లో 18 రకాల సేవలు అందిస్తున్నామని, రూ. 5 లక్షల చొప్పున స్వల్పకాలిక రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతు తీసుకునే ప్రమాద బీమా సొమ్మును పెంచేందుకు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. రుణం తీసుకున్న రైతు మరణిస్తే ఆరుణం రైతుకు భారం కాకుండా రైతు, డిసిసిబి, పిఏసిఎస్, ఆప్కాబ్ కలిసి చెల్లించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పిఏసిఎస్ ల ద్వారా ఇప్పటికే రైతులకు 80 శాతం యూరియా అందజేశామని, అవసరమైన చోట గోడౌన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డిసిసిబిల్లో కూడా స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గొర్రెలు మేకలు పెంపకం దారులకు రుణాలు అందిస్తామని తెలిపారు. చాలా కాలంగా రుణాలు తీసుకుని చెల్లించిన వారికి వన్ టైం సెటిల్మెంట్ అవకాశం కల్పిస్తామన్నారు. రీ సర్వే ఇబ్బందులు కారణంగా వన్ బి, పాత పట్టాదారు పాస్ పుస్తకం తీసుకువస్తే రుణాలు ఇవ్వాలని పిఏసిఎస్ లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 98 పిఏసిఎస్ లు ఉన్నాయని, అందులో 4.56 లక్షల మంది రైతులు ఉన్నారని, ఇప్పటికే డిసిసిబి 30 బ్రాంచ్ లు ఉన్నాయని, కొత్తగా 2 శాఖలు ఏర్పాటు చేశామని, అవసరమైన చోట శాఖల ఏర్పాటుకు కృషి చేస్తామని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ బోడపాటి శివ దత్, డిసిసిబి సీఈవో డివిఎస్ వర్మ, నామవరం పిఏసిఎస్ చైర్మన్ గెడ్డం కన్నబాబు, భూమి కాలువ చైర్మన్ గెడ్డం చైతన్య, పిఏసిఎస్ డైరెక్టర్లు పక్కుర్తి నూకరాజు, శ్రీరంగం వీరభద్రరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ..

సమస్యలు పరిష్కారానికై పాత తాలూకా కేంద్రాల వద్ద ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర-చోడవరం : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న నిరసన వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం పాత తాలూకా కేంద్రాల్లో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ నిరసన ప్రదర్శన చేపట్టి చోడవరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు తమరాన త్రినాధ, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సిరికి దుర్గాప్రసాద్, అనకాపల్లి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు ఎం మహాలక్ష్మి నాయుడు, జిల్లా శాఖ కార్యదర్శి బి దేముడు బాబు, ఉపాధ్యక్షులు కొయ్య విజయలక్ష్మి, చోడవరం మండల శాఖ అధ్యక్షులు ఆర్ చిరంజీవి, ప్రధాన కార్యదర్శి కే మల్లేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు గొల్లు శ్రీనివాసరావు టీచర్స్ కోపరేటివ్ కార్యదర్శి ఆర్ వి ఎస్ సత్యనారాయణ బుచ్చయ్యపేట అధ్యక్షులు శేషు కుమార్ చేడికాడ ప్రధాన కార్యదర్శి ఎన్ టీవీ ఫణి కుమార్ జిల్లా కౌన్సిలర్స్ కసిరెడ్డి శ్రీనివాసు దోకల సింహాచలం నాయుడు వంటాకు గోవిందరావు బి.వి కె కిషోర్ కే వీరభద్రరావు ఎం శ్రీనివాసు ఆర్ ఈశ్వరరావు కండేలా వెంకట్రావు సత్యనారాయణ ఎం గోవిందు కాళ్ళ వెంకటరమణ లెక్కల ప్రసాదు గరిమెళ్ళ కామేశ్వరరావు జి శ్రీనివాసు కసిరెడ్డి గౌరీ శంకర్ ఆర్ ప్రసాదు ఆర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం "జాతీయ హిందీ సమారోహ" దినోత్సవాన్ని ఘనంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పికిరణ్ కుమార్ ప్రారంభించారు. కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ సూర్యవతి మాట్లాడుతూ హిందీ జాతీయ భాషగా గుర్తించబడిందని,గాంధీ కారు చెప్పిన మాటను ఇక్కడ ఉటంకిస్తూ" జాతీయ భాష లేని దేశం మూగబోయినటు వంటిదని" తెలియజేశారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ హిందీ నీ జాతీయ భాషగా 1949లో రాజ్యాంగం ప్రకారం ప్రకటించారని,విద్యార్థులుగా తెలుగుతోపాటు హిందీ నేర్చుకోవడం వల్ల భాషా నైపుణ్యం .అలవడుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా హిందీ భాషలో పద్య పఠనము, వక్తృత్వ , వ్యాసరచన, పోస్టర్ పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు లికిత ,కావ్య, యమున, గాయత్రీ మొదలు విద్యార్థులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి ,ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ మల్లిబాబు, డాక్టర్ జ్యోతి, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్నభారతి ,బి పిచ్చమ్మ, డి.మాల్యాద్రి, డాక్టర్ రాధాకృష్ణ, శ్రీ వి అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సంధ్య శ్రీ,,డాక్టర్ కృష్ణారావు, శ్రీ వెంకటేష్, డాక్టర్ వాసు రాజు, నరస్వతి,రామలక్ష్మి,కోమల,కామర్స్ శ్రీనివాసరావు, కెమిస్ట్రీ సంతోష్, కంప్యూటర్ గణేష్ అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రంధాలయాలు చదివి ఉద్యోగాలు పొందన వారికి టౌన్ సీఐ సత్కారం

విశాలాంధ్ర-నర్సీపట్నం: శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం లో చదివి ఉద్యోగాలు పొందిన యువతకు గ్రంధాలయధికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు. కార్యక్రమంనకు అతిథులుగా టౌన్ గో విందరావు, ఎం ఈ ఓ 1 సీ హెచ్ తలుపులు, ఎం ఈ ఓ 2. నాగేంద్ర పాల్గొన్నారు. సీఐ గోవిందరావు మాట్లాడుతూ ఉద్యోగంలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులు చేసిన త్యాగానికి ఋణం తీర్చుకోవాలని, సమాజానికి గుర్తుండిపోయే విధంగా మీ సేవలు ఉండాలని కోరారు.ఉద్యోగం రానివారు క్రుంగిపోకుండా ప్రయత్నించాలని తప్పక విజయం సాధిస్తారని అన్నారు. ఎం ఈ ఓ తలుపులు మాట్లాడుతు గ్రంధాలయం లో వున్న సౌకర్యాలు, పుస్తకాలు వినియోగించుకొనుటవలన ఎక్కువ జ్ఞానాన్ని, అన్ని పోటీపరీక్షలకు సిద్ధపడవచ్చని అన్నారు. ఉద్యోగం పొందిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. నాగేంద్ర మాట్లాడుతు ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, దేశభవిష్యత్తుకు ఉపయోగపడె యువతను అందించాలని కోరారు. పోలీస్ శాఖలో ఉద్యోగం పొందిన వారికీ సమాజానికి ఎక్కువ సేవలను అందించాలని కోరారు. డీఎస్సి 2025 లో ఉద్యోగం పొందిన బి. శివ మాట్లాడుతు 2018 డిఎస్సీ లో జాబ్ రానందుకు క్రుంగిపోకుండా కష్టపడి చదివి ఈసారి ఉద్యోగం పొందడం, లైబ్రేరియన్ అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచి ఎంతో సహకరించి నా విజయానికి కారణమయ్యారని పేర్కొన్నారు. స్టేట్ 9 వ ర్యాంక్ సాధించిన వెస్ట్ గోదావరి యువకుడు కె. త్రిమూర్తులు మాట్లాడుతు నేను ఈ జిల్లా వ్యక్తిని కానప్పటికి ఇక్కడి వారందరు నన్ను బాగ ఆదరించారాని, మరి ముఖ్యముగా లైబ్రరియన్ నాకు కావలసిన పుస్తకాలు అన్ని అందుబాటులో ఉంచి నా విజయానికి కారణమయ్యారని అన్నాడు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగం పొందిన వారందరు తమతమ వృత్తిలో ఉన్నత స్థాయికి ఎదగాలని దీవించారు. అతిథుల చేతులమీదుగా ఉద్యోగం పొందిన వారికందరికి శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా గ్రంధాలయధికారిణి దమయంతి ని ఉద్యోగం పొందిన 8 మంది ఆనందంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠకులు, యువతీయువకులు పాల్గొన్నారు.